క్లుప్తంగా

అవయవ దానం

శావల్యాపురం: అవయవ దానం గొప్పదని అమ్మ నేత్ర అవయవ దాన ప్రోత్సాహకుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా కో–ఆర్డినేటర్ సంద్రపాటి చలపతిరావు చెప్పారు. ఆదివారం మండలంలోని వేల్పూరులో అవయవ దాతలు అంగీకార పత్రాల ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. కో–ఆర్డినేటరు చలపతిరావు మాట్లాడుతూ అవయవ దానం వల్ల మరణించిన తర్వాత కూడా జీవించవచ్చని వివరించారు. దాతలు సెల్‌నంబరు 94920 81140ను సంప్రదించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని సీపీఎం సీనియర్ నాయకులు బోయపాటి వెంకట్రాయుడు, ఎస్.సుశీల నేత్ర దానం చేయనున్నట్టు అంగీకార పత్రాలను అందజేశారు.

నేడు 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

నరసరావుపేట: పట్టణంలోని 12వ వార్డు ప్రకాష్‌నగర్‌లో స్వామి స్కూలు వద్ద నుంచి సోమవారం సాయంత్రం ఐదుగంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం వెల్లడించారు. అధికారులు, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటామని, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీస్తామని వివరించారు.

రొంపిచర్ల మండలంలో వర్షం

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఆదివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో వాన పడింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పొలంలో పంటకోసి, ఆరబెట్టి ఉన్న వరి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి రైతులు హైరానా పడ్డారు.

ముగిసిన వాపక్షాల ప్రచారభేరి

నరసరావుపేట ఈస్ట్: వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ చేపట్టిన ప్రచార భేరీ ముగింపు సభ ఆదివారం జరిగింది. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సభలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు వివరించారు. కేంద్రప్రభుత్వం ధరలతో సామాన్యులపై మోయలేని భారం వేస్తోందని విమర్శించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదనవెంకట్, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటిరంగయ్య, గౌస్, యు.రాజు, కృష్ణారెడ్డి, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు, సీపీఎం పెద్దిరాజు, షేక్‌సిలార్, రామారావు, బోసు, నాగరాజు, నాగేశ్వరరావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు పోలేరమ్మ తిరునాళ్ల


చిలకలూరిపేటటౌన్: మానుకొండవారిపాలెం గ్రామంలోని పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మే 2న నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం సాయంత్రం సిరిమాను ఊరేగింపు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరంలో 180 మందికి సేవలు



నరసరావుపేట రూరల్: పమిడిపాడులో ఆదివారం డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆస్పత్రి లాప్రోస్కోపిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ శబరి గిరీష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చింతా కృష్ణచైతన్య, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సత్తిరెడ్డి, ఈఎన్‌టీ వైద్యుడు డాక్టర్ రజిత, డాక్టర్ నరేంద్రలతో కూడిన వైద్యబృందం శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించింది. 180 మంది రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసింది.

ఎంఆర్ ఫౌండేషన్ చేయూత



చిలకలూరిపేట: స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన షేక్ మస్తాన్‌బాష చిన్న వయసులోనే మెదడు వాపు వ్యాధికి గురయ్యాడు. అవయవాలు పనిచేయక కదల్లేని స్థితిలో ఉన్నాడు. తండ్రి లేకపోవడంతో తల్లి ఫాతిమా కూలి పనులు చేసుకుంటూ కుమారుడికి చికిత్స చేయిస్తోంది. పేదరికంతో బాధపడుతున్న వీరి విషయం తెలుసుకున్న ఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మల్లెల రాజేష్‌నాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు.

పేదయువతి పెళ్లి ఖర్చుకు ..

ఎన్టీఆర్ కాలనీకే చెందిన పేద యువతి షేక్ నాగుర్‌బీ పెళ్లి ఖర్చుల కోసం ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేశారు. పెళ్లి రోజు భోజనాలకు అయ్యే ఖర్చు కూడా భరిస్తానని రాజేష్‌నాయుడు హామీ ఇచ్చారు.

గడప గడపకు సంక్షేమం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



చందవరంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: విద్య, వైద్య రంగాల్లో సువర్ణాధ్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంక్షేమ ఫలాలను అందుకోవటంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. మండలంలోని చందవరం గ్రామంలో ఆదివారం మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోలేరమ్మ గుడిలో మంత్రి పూజలు చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో పర్యటించారు. గడిచిన నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ముందుగా ఆమెకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటి తలుపు తట్టి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలే స్వయంగా ముందుకు వచ్చి ప్రభుత్వం తమకు చేసిన మేలును జన్మలో మరువలేమంటూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఏ చిన్న పథకం పొందాలన్నా జన్మభూమి కమిటీ సభ్యులను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదని, టీడీపీ కండువా కప్పుకుంటేనే పథకమిస్తామంటూ జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను వేధించారని గుర్తు చేశారు. టీడీపీ నేతల దుర్మార్గాలకు విసుగెత్తిన ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టారన్నారు. ఈ గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనేనని చెప్పారు. నాడు నేడు ద్వారా విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతుల కల్పన, వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో నాణ్యమైన ఉచిత వైద్యం వంటివి లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని మన నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించటం మనందరికీ గర్వకారణమన్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లే అవసరం లేకుండా ఎన్నో వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ఇటీవల గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్ల ఆధ్వర్యంలో జరిగిన జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతమైందని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, నాదెండ్ల, గణపవరం సొసైటీ చైర్మన్లు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, పార్టీ నాయకులు విడదల గోపీనాథ్, చేరెడ్డి అంకిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, కాట్రు రమేష్, చేరెడ్డి దశరధరామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, పూదోట రామకృష్ణ, ఆవుల గోపీ, పూదోట గంగిరాజు, వనమాల వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీను, చేరెడ్డి సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, వెంకటరెడ్డి, అనంతరామిరెడ్డి, గొంటు అర్జున్‌రెడ్డి, రాఘవరెడ్డి, అప్పిరెడ్డి, రామిరెడ్డి, గొంటు హనిమిరెడ్డి, నారాయణరెడ్డి, మేకతోటి హనుమయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి తిరునాళ్ల

రొంపిచర్ల : బుచ్చిబాపన్నపాలెం గ్రామంలోని అంకమ్మ తల్లి ఆలయ తిరునాళ్ల ఆదివారం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో గోపిరెడ్డి మాట్లాడారు. అంకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, గ్రామ సర్పంచ్ ఓర్సు జయమ్మ, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్రామయ్య, మాజీ సర్పంచులు చీమల శ్రీనివాసరెడ్డి, గజ్జల మునలారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పోతులూరి సుబ్బారెడ్డి, పమ్మి నాగిరెడ్డి, ఇర్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు



రొంపిచర్లలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



చిలకలూరిపేటలో అన్నదానం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొల్లాపల్లి/రొంపిచర్ల/ఈపూరు/చిలకలూరిపేట/వినుకొండ(నూజెండ్ల) : రేమిడిచర్లలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు.

■ రొంపిచర్ల మండలంలోని కొనకంచివారిపాలెం, కర్లకుంట, రొంపిచర్ల గ్రామాల్లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. రొంపిచర్ల ఆలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

■ ఈపూరు మండలంలోని ముప్పాళ్ల, వనికుంట, కొండ్రముట్ల, కొండాయపాలెం గ్రామాల్లో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధానోత్సవాలు ఆదివారం జరిగాయి.

■ చిలకలూరిపేటలోని భాస్కర్ సెంటర్‌లో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఏకశిలా విగ్రహం వద్ద ఆరాధనోత్సవాలు ఆదివారం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కొమరవల్లి పాడు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, నాయకులు తాళ్ల అంజిరెడ్డి, పెరుమాళ్ల సత్యనారాయణ, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నందెబోయిన శ్రీనివాసరావు తదితరులు అతిథులుగా పాల్గొని అన్నదానం ప్రారంభించారు.

■ వినుకొండలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో రుద్రహోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. నూజెండ్ల, జంగాలపల్లి, కంభపాడు, చెరుకుంపాలెం గ్రామాల్లో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు.

నైపుణ్యాలు పెంచుకోవాలి



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న తులసీ గ్రూప్ అధినేత తులసీ రామచంద్రప్రభు

నరసరావుపేట రూరల్: విద్యార్థులు డిగ్రీతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తులసీ గ్రూప్ అధినేత తులసీ రామచంద్రప్రభు తెలిపారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాల 18వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో కళాశాల నుంచి టీసీఎస్, విప్రోతో పాటు పలు కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతోపాటు విద్యలో, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన పాటించడం ద్వారా ఉన్నత శిఖరాలు చేరుకోగలరని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినీ గాయనీ శాయి శిల్ప తన బృందంతో గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి సెలవులను వినియోగించుకోవాలి

నాదెండ్ల: గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం, స్కూలు వార్షికోత్సవం నిర్వహించారు. ముందుగా పాఠశాల వార్షిక నివేదిక అందించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.గురులింగం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగళ్ళసాంబశివరావు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

యడ్లపాడు: కొండవీడు గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఆదివారం జరిగింది. సర్పంచ్ మహమ్మద్ యూనిస్‌తోపాటు హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు, గ్రామపెద్దలు యూపీ స్కూల్‌ను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేసుకుకోవాలని తీర్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం

రొంపిచర్ల :స్థానిక బొడ్రాయిసెంటర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (న్యూ) వార్షికోత్సవం ఆదివారం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అమరనాథ్, పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ పిడెం హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎం కప్ బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు విద్యార్థినుల ఎంపిక



వినుకొండ టౌన్: తిరుపతిలో సోమవారం నుంచి జరగనున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు హవిలా, శశి సాయి దీపిక, కావ్య ఎంపికైనట్లు, స్థానిక నిర్మల ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ డెన్నిస్ సుప్రియ ఆదివారం తెలిపారు. విద్యార్థినులకు తర్ఫీదునిచ్చిన శిక్షకులు జోనానాయక్, శ్రీనివాసులును అభినందించారు.

సచివాలయాల్లో మండల స్థాయి స్పందన

నాదెండ్ల/శావల్యాపురం/రొంపిచర్ల/నరసరావుపేట రూరల్/ యడ్లపాడు/ చిలకలూరిపేట టౌన్/ బొల్లాపల్లి: ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని ఈ సోమవారం నాదెండ్ల ఒకటో సచివాలయంలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎ.వి.రమణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతివారం ఎక్కువ అర్జీలు వస్తున్న నాదెండ్ల ఒకటో నంబర్ సచివాలయంలో స్పందన నిర్వహిస్తున్నామని వివరించారు.

■ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం శావల్యాపురం మండలం శానంపూడి గ్రామ సచివాలయంలో మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తహసీల్దారు షేక్ జాన్‌సైదులు తెలిపారు.

■ రొంపిచర్ల మండలంలోని గోగులపాడులో సోమవారం మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అంకారావు తెలిపారు.

■ నరసరావుపేట రూరల్ మండలంలోని రావిపాడు సచివాలయంలో సోమవారం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ రమణానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

■ యడ్లపాడు మండలం వంకాయలపాడు సచివాలయంలో సోమవారం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

■ చిలకలూరిపేటటౌన్: చిలకలూరిపేట మండలంలోని కావూరులో సోమవారం మండలస్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తహసీల్దార్ జి.సుజాత తెలిపారు.

■ బొల్లాపల్లి మండలం గరికపాడు సచివాలయంలో సోమవారం మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ వి.సుధాకర్‌శర్మ ఆదివారం తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం



గురువులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

వినుకొండ(నూజెండ్ల) : సీతారామపురం గ్రామంలోని ఎస్‌వీఎస్‌సీ హైస్కూల్‌లో 1971–72, 1972–73, 1973–74 సంవత్సరాల్లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వర శర్మ అధ్యక్షత వహించగా తొలుత పూర్వవిద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. నాడు స్కూల్లో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను సన్మానించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌కు 8 కంప్యూటర్లను విరాళంగా అందజేయనున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం

నరసరావుపేట/శావల్యాపురం/వినుకొండ టౌన్/రొంపిచర్ల: పట్టణంలోని సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్‌లో కొత్తగా నిర్మించిన ఎయిర్‌కండిషన్డ్ వాసవీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుంటూరు పశ్చిమ శాసన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు, పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కల్యాణ మండపం అభివృద్ధి కోసం ప్రకటించిన డబ్బులను చెక్కుల రూపంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్యవర్గ సభ్యులకు అందజేశారు. దేవస్థానం చైర్మన్ కొత్తమాసు వెంకటమల్లారావు, కార్యదర్శి మిరియాల నాగప్రసాదరావు, కోశాధికారి కొత్తమాసు కాశీవిశ్వనాథరావు, మిట్టపల్లి వెంకటకోటేశ్వరరావు, సాధు ప్రతాప్‌కుమార్, గుబ్బా చంద్రశేఖర్, నిడమానూరు సురేంద్ర, ఊరా భాస్కరరావు, కొత్త సాంబశివరావు, వీ.సాంబశివరావు, కొత్తూరి కిషోర్‌బాబు, కపలవాయి విజయకుమార్, మాజేటి సాంబశివరావు, కేపీ రంగారావు, పెనుగొండ వెంకటేశ్వరరావు, కొపురావూరి వెంకటరమణ, చేగు వెంకటేశ్వరరావు, చిన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాసవీమాత జయంత్యుత్సవం

■ శావల్యాపురంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీవాసవి మాత జయంత్యుత్సవం ఆదివారం నిర్వహించారు. వాసవి మాత, అమరజీవి పొట్టి శ్రీరాములు, గాంధీజీ చిత్రపటాలకు పూల మాలలు వేశారు. పులిహోర మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు రెడ్డి గోపాల కృష్ణ, గట్టుపల్లి సత్యనారాయణ, పద్మనాభుని హనుమంతరావు, జక్కా సాంబశివరావు, సనిశెట్టి వెంకట గురువీరాంజినేయులు, కేతేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినుకొండలో..

వినుకొండ టౌన్: వాసవీ కన్యకా పరమేశ్వరి జయంత్యుత్సవం స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్, వనితా క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

రొంపిచర్లలో..

రొంపిచర్ల: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి జయంత్యుత్సవం జరిగింది. ఏటా వైశాఖ శుద్ధ దశమి రోజున అమ్మవారి జయంత్యుత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి ఆలయ ఆవరణలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.



వినుకొండలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు



కల్యాణ మండపం ప్రారంభిస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, మద్దాళి గిరి

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన శ్రీశ్రీ



శ్రీశ్రీకి నివాళులర్పిస్తున్న సాహిత్య సంస్థ సభ్యులు

చిలకలూరిపేటటౌన్: సామాన్యుడి సమస్యలపై కలమెత్తిన ఆధునిక తెలుగు కవి మహాకవి శ్రీశ్రీ అని ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావు చెప్పారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవి శ్రీశ్రీ అని వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ గోరంట్ల నారాయణ, జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇన్‌చార్జి డి.వీర్రాజు, నాగలింగం, సరోజిని పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీ జయంత్యుత్సవం

నరసరావుపేట ఈస్ట్: స్థానిక ప్రకాష్‌నగర్‌లోని లిమ్రా ఇనిస్టిట్యూట్‌లో అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంత్యుత్సవం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ పాల్గొని శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లిమ్రా ఇనిస్టూట్ డైరెక్టర్ షేక్‌కరిముల్లా, బెస్ట్ స్కూల్‌డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షురాలు పటాన్‌కరిష్మా, అమర్, సర్ఫినిసా పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు



మాట్లాడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ రాంబాబు

చిలకలూరిపేట: పుణ్యక్షేత్రమైన అరుణాచలం గిరిప్రదక్షిణ, స్వామి దర్శనం కోసం చిలకలూరిపేట డిపో నుంచి ప్రత్యేక సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.రాంబాబు తెలిపారు. ఈ నెల మూడో తేదీ రాత్రి ప్రత్యేక బస్సు బయలుదేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ తదితర పుణ్య క్షేత్రాలను సందర్శించి ఐదో తేదీ పౌర్ణమి రోజు అరుణాచల పుణ్య క్షేత్రం సందర్శన అనంతరం అక్కడి నుంచి బయలు దేరి ఆరోతేదీ తిరిగి చిలకలూరిపేటకు చేరుకుంటుందని వివరించారు. ఈ సర్వీసుకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ఒక్కొక్కరికి రానుపోనూ రూ. 2,500 చార్జిగా నిర్ణయించినట్టు వెల్లడించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సాయిరామ్ పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించాలి



సావిత్రిబాయిపూలే నృత్య రూపకం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

శావల్యాపురం: పిల్లల్లో నైపుణ్యాలను, సృజనను గుర్తించి ప్రోత్సహించాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు కొణతం ఏరుకలరెడ్డి సూచించారు. ఆదివారం శావల్యాపురంలో శ్రీరామా పబ్లిక్ స్కూలు 23వ వార్షికోత్సవం జరిగింది. ఏరుకలరెడ్డి మాట్లాడుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం భారతదేశ ఔనత్యాన్ని, రాష్ట్రాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆయా సంస్కృతులకు గుర్తుగా విద్యార్థులు చేసిన వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంఘ సంస్కరణకర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చరిత్రను వివరిస్తూ ప్రదర్శించిన నృత్యరూపకం ఆద్యంతం ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, వైఎస్సార్ సీపీ మండల కో–ఆర్డినేటర్లు బోడెపూడి శ్రీనివాసరావు, చిట్టేటి రవి, పొట్టిపాటి శ్రీను, కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చందు, ప్రిన్సిపాల్ కె. రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.